# వడ్రంగి పిట్ట

పడాల్ దొర ఫెడేల్ ఫెడేల్ మని తలుపులు తన్నేసి బొందలాంటి వళ్ళంతా తోముతూ బడ్డీమీద కూలబడ్డాడు.

ఎదురుగా పశువులపాకలో గవుడిగేదె, వెటకారంగా చూసింది దొరవంపు...... నా వళ్ళూ నీవళ్ళూ పోటీవేసి చూసుకో అన్నట్లు......

"ఛస్...దిక్కుమాలిన తలుపులు..." అని అరిచాడు. పాలికాపు తిలుపులయ్య 'వొస్తన్నా దొరా!' అని రంగంలో ప్రవేశించి... "ఏం పిలిచారూ?" అని ముఖం బోకి ముఖంలోకి చూశాడు

కన్నయేనుగు పిల్లలా ఏపుగా ధాన్యం కొట్టు తలుపులు తన్నిపారేశాడు. ఫెళఫెళ విరుచుకపడాయి తాటిలవాటి పుచ్చుపట్టిన చెక్కలు...

"తన్నకువచ్చినా, ఊడిపడం లేదురా! తలుపులు...అందుకే విరగొట్టేశాను..."

తిలుపులయ్య ఏ చెక్కకా చెక్క, ఏముక్కకాముక్క చూసి, భోరుమన్నాడు.

గవుడిగేది పాకలో భళ్ళున తుమ్మి పకపక నవ్వింది. పేడకంపు గుప్పుమంది. పాకమీద తాటాకులు టప టపలాడాయ్ గాలివిసురుకి!

తిలుపులయ్య పలుపులు తెంచుకొన్న పశువులా బెదురు బెదురుగా చూసి, ఇకిలించి..."దొరోయ్! కొత్త తలుపులు చేయించాలి......అసలిలా జోరుగా గుప్పులు మారిపోతుంటే...దాన్నెందుకు బొస్తావ్? అలా పేకి కొట్టు తయారవ్వక పోయినా... బళ్ళో యీదిలో నిలబడి యేడవ్వాల్సిందే!" అన్నాడు.

పడాల్ దొర వళ్లు భళ్ళున విప్పుకొని... కళ్ళు మిటకరించి, గేదవంపు చూస్తూ, "ఒరేయ్ తలుపులూ...! గేదని తోలుకు పోయి, అప్పగిచ్చి......దార్లో వొడ్డరం మేస్త్రిని యెంటేసుకురా! యెలు...... పొయ్యిందో నీతల వితకబొడుస్తా...పో"

పడాల్ దొర కాలు నొప్పిపుట్టి తడుముకొన్నాడు. తలుపు చెక్కలు విషాదంగా తొంగిచూస్తున్నయ్! తారాడు పొగాకు కాడ పైకిదీసి, పాయలుదీస్తుంటే తలుపులు, చెయ్యి చాచాడు "దొరోయ్! దొరా!" అంటూ...

"పొగాకు పాయలు దీసినప్పుడల్లా చెయ్యి చాస్తావు...ఏం కర్మరా! నెల తిరక్కుండానే, జీతం జీతంలాగ తీసుకెళ్తావు....ఇంకెప్పుడన్నా అడిగావో...! హుం" అని ఉరిమాడు దొర.

తిలుపులయ్య పొంగుతున్న గేదని తోలుకొని, బయల్దేరాడు...దొరమాటలు 'వొడ్డరం మేస్త్రిని తీసుకరాపోయావా... బుర తిలుపులుముక్కల్ని చెక్కన వొక్కటా' అన్న విసుగులు...నెమరేసుకుంటూ ముందుకు పోగాడు.

---

"రమణశ్రీ"

---

"సామ్యేల్ గాడు లేడూ...? ముసలి తొక్క......అణిపిలూ" అంటోంది మనస్సు...

పడాల్ దొరంటే, తనలాంటి కాపీసిళ్ళకి దొర. పొలం పండిస్తాడు. ధాన్యం తీసుకొచ్చి కొట్లు నింపుతాడు. అమ్ముతాడు. మళ్ళీ పొలం పెట్టుబడిపెట్టి పండిస్తాడు. తన కళ్ళ చుట్టూ గుండ్రంగా తిరుగుతోంది జీవితం...

పొగాకుపాయతో జానెడు చుట్ట చుట్టి వెలిగించాడు దొర...గుప్పు గుప్పున పొగ బండిలా చప్పుడుచేస్తూ పీలుస్తూ...కమ్మని వాసన గుండెల్నింపుకొంటూ...ఎదురు చూస్తూ...

అంతా తను సంపాయించిందే...స్వార్జితం... ఓహ్ ధాన్యం పంట...విరగబండిన చేలు...విరూపాక్షుప్పలు ఆ కొలమంత యెత్తు లేచి...ఎన్నాళ్ళు నూర్చినా తరగడం లేదు. వాలుగు బంతులు దూడలు రాత్రింబగళ్ళు తొక్కిరి బిక్కిరైపోయి తిరుగుతున్నా తరగడం లేదు.

ఏనాటి తలుపులో...? ధాన్యంకొట్టువి, తడిసి, వాని ఎండకెండి. అటూ యిటూపడకుండా పేచీ పెడితే కాలితో వగలదన్నాడు...అదృశ్యం మరీ మరీ గుండెలకి తెరచాటి తోలు బొమ్మలాట లాడుతోంది.

కొబ్బరి చెట్టుమీద వడ్రంగిపిట్ట ముక్కుతో బెరడుమీద చప్పుడుచేస్తూ చూస్తోంది దొరవంపు...'నీకొబ్బరి చెట్టు బెరడికింద పురుగుల్లేవేం?' అంది గొంతు చించుకొని...

వడ్రంగి పిట్టమీద దొర కోరగా చూసి... తల దించేసుకొన్నాడు...

కళ్ళెం తెంచుకున్న గుర్రంలా మాట్లాడే పెళ్ళాం లోపల్నుంచి తొంగిచూస్తోంది...

"ఏయ్! ఇదిగో! నూడు...ఆ తలుపులలా పగల్నాకకపోతే, కొబ్బరి చెట్టెక్కి కొబ్బరికాయలు దింపరాదూ!" ఇలాగే, నానా వాగుడూ వాగుతూ రెచ్చగొడుతోంది.

"కొత్త తలుపులు చేయించనా కెంతవుద్దో ఎరుగుదువా?...ఇలాగే, డబ్బు తగలెట్టెయ్! నిప్పు నెత్తికొసది...అనుక్కు తినొచ్చు. యెవరు కుర్రోళ్ళున్నారు...మనిపికెంత తోసి అంతేకి...నా మెళ్ళో పుస్తెతడు మారరం చేయించావు?!...తెచ్చిన దాన్నెం ధర నిలబెట్టుకొన్నావా? అంతే అది నేను...తెచ్చి పారనూకుతావు... నీతో యెలాపావను?...ఏటి ముందు కాపరం?...ఎందుకొచ్చిన కాపరం?..."

పడాల్ దొర పొగాకు పొగలో పొగచెక్కిన ముఖం...ఇల్లాలు నిరంతరం ఉపయోగించే సాహిత్యంతో జేవురించింది. బుసబుస పొంగిపోయాడు. వంటిమీద జారుతోన్న గొంగళిలాంటి గువ్వలుతో వళ్ళు బరుక్కుంటూ, "ఛీ...నోర్ముయ్!" అని అరిచాడు.

ధాన్యంకొట్టు హోరుమని, ఆవులించింది. పసిపర వాతావరణం కుక్కలా మొరిగింది... తన యింటి చుట్టూ పాకలూ...గడ్డిమేట్లూ, పశువులపాకలూ...మేకలూ...గొర్రెలూ... అదికి బళ్ళు తోలుకొచ్చే యిబ్బో...పశువుల సంతలో కేగాల్ను... ఒకళ్ళిమిటి? నానా ఖాళీ ఖాంగలం...తన యింటి చుట్టూ ముసురుతోంది!

'అట్టా పేలికి కొట్లు బాగుసేయించి తిలుపులు కటించి ఉంచాల...లేకపోతే..." అంటోంది మనస్సు.

'ఏదీ యిటు రద్దీ...లే!" అంటోంది పెళ్లాం గొంతు. వడ్డంగిపిట్ట చెట్టుమీద ఎగురుతో, ఉలిలాంటి ముక్కుతో బెరడుని కలిచి, పురుగుల్ని తిని కడుపు నింపుకొంటోంది.

పెళ్లాం గొంతు ఖణఖణ మోగుతుంది.

"అబ్బబ్బ! వ కొంగ సెప్పావేటి! నాకు తెలదూ? ఏ చేసా, లిటి గోళిసుంచే దానాల తంతు ల్నడిగితే సరి! అదు నీ సెప్పి తిప్పి పాడు... ఈపడాల్ దొరదగ్గిరా! దొంగ కొలు...విసా, రాసీ...అదిమొగం...అదెం సేసును?" అనుకున్నాడు.

"వోడరం మేస్త్రి సంగతి నాకు తెలదు. జాగర్తగా సుసులుకో! అన్నీ కొత్తొచ్చ్యమిర్చి పెట్టమంటాడు. అది గాకా లిది గావాలని పదిసార్లు తిప్పి పంపుతాడు. సూసుకో! ఆడిపల్లో బడావో, లేని పట్టు పిండి పట్టు పిండివారేసాను."

మళ్ళీ కంచులా మోగింది పెళ్లాం...

తిలుపులయ్య తిగావుకొంటూ సంకటి షామ్యేల్ ని వెంటబెట్టు కొచ్చాడు.

"సిక్కుడు దొర'య్! షామేల్ తాం. బలే పనోడులే! అడ్డు సూడాల...అడిపని సూడాల... పెదబాడిలి సక్కదులో, ఈడి తిర్యాతే...తాటె పెటకి పెట్టు మంగలి పదాలు సెక్కినట్టు సెక్క పారేసాడు! ఇక మోటపనో! ఊళ్ళో వాళ్ళందరికీ, ఈడే గురువు... మా సెసెపనోడులే దొరా!"

"అబ్బ! యేటాసోద..." కొంగ్రడించి ఉమ్మేసి, "ముసలి తొక్కుని లాక్కొచ్చే వేంటి? తోసెడిక్క?... ఈడికంటే, సద్దుముండావో డెవడూ దొరకలేదటా నీకు!" అని గదిమాడు దొరం.


"అంతా పనులోకి పోయ్యారుదొరా! ఎవడూ కనిపించక... ఈడు మాతరం... తిక్కవోడా?... కొంచెం సరిగా సేయించొచ్చుని లాక్కొచ్చాను."

అన్నాడు తిలుపులు...

షామ్యేల్ బాటగా, ముడతలుపడి, అద్దుదు కొగితం పెల్సిన జల్ల సీగరంగులో, చెత్తిమీద తెలుపూనలుపూ కలిసిన వెంట్రుకలూ పచ్చిగడ్డీ, ఎండుగడ్డీ కలిపి మేటిరు పడేసినట్టున్న తలా, పెన్సులు రేగిన గాజు గోళీల్లా కళ్ళు, ఆజీరంలో చెప్పులు తపతప లాడించుకొంటూ నిలబడ్డాడు పడాల్ ముంగు.

-తిలో ఇష్వాకులనాటి రంపం...పిడి పగిలి, దారం చుట్టబడి. దాడి కింది పద్దానికి నిండంగా తడతడ లాడుతోంది.

అప్పటికప్పుడే దుకోణం పరిచేశాడు. చిత్రీపుల్లూ, చిత్రిపల్లూ. ఉలీ, ఉక్కు బాకిత్, వెగురు బొంగుతూణీరంతో ఇన్ని ఒలుగులూ, కొలతలు కొలవడానికి అడుగు



పంటకళ్లంలో పల్లెపడుచులు

[ఫొటో : ఎస్. పరశురాం—నాసిక్.

బద్దా, మూలమట్టం, రంధ్రాలు తొలిచే బర్మా...అన్నీ సద్దుకొంటున్నాడు చిరిగి పోయిన పంచిలోంచి భద్రంగా వేళ్లాగి...

"ఏటిదొరా! పెం కనిసెప్పు! సిటికెలో సేసి పారేస్తాను..." అని చిత్రీపుల్లు తీసి, ఇంత కొబ్బరిసూని ముక్క వేసి, పలకరాయి మీద పదునెక్కించడం మొదలెట్టాడు టక టక సాగుతూ...

చిత్రిపల్లు సాగుతోంటే షామ్యేల్ వయస్సూ ఊగుతోంది. చేతిమీద నరాలు తట్టు తేలివస్తూ, రక్తం ఉరకసుగా ముందంగా పారుతో, కోరికలు చచ్చిపోయిన జరం నరాల్లో ప్రసంగుతో, మధ్యాహ్నం రబోయే ఆకలితో పడాల్ వెంపు ఆశగా చూస్తూ, తిలుపులు వెంపు గర్వంగా నవ్వుతో చూస్తూ...తిపపనిలో కోప్పడిరుతున్నాడు.

'సూడరా! శామేల్! దాన్నెంకోలు తిలుపులు సూడు. తిలుపులాడించనా కేటిమంటావో? సెప్పు. పైన దిడ్డీ పట్యానికి గొళ్ళెమెయ్యాలి!'

పడాల్ దొర గర్జించాడు. మాటల్నిండా మటుంపు కొడుతోంది.

కేంటిలా జరుగుతోందోనని...పెళ్లాం దగ్గరకొచ్చి, పర్య కేక్కపోంది.

"మాకి తిం దొరా! మాపాడాల కాడోత్తి! మా రెంతిచ్చినాసరే! సొంతపనిలాంటేది..."

"అలాటేయేసదావు. ఆనక పేపీలుపడటం మాసేత గాదు...నిక్కచ్చిగా చెప్పు..." అంది పెళ్లాం గొంతు.

శామ్యేల్ పగిలిపోయిన గాజుకళ్ళు చిత్రంగా మెరిశాయి.


# ★ వడ్రంగిపిట్ట ★

"రోజుకూలి...రెండున్నరా ఇప్పించు దొరా!"

'ఏడిసినట్టుంది. తొమ్మిదిగంటలకి పనిలో కొచ్చి, రోజుకూలడగటానికి సిగ్గు లేదురా! పోనీ...కంట్రాక్టు మాటెత్తుకుంటావ్?''

'ఇంతోటి పిలకపనికి కంటరాక్టెందుకు? మీ యిష్టం...ఏంతోస్తే అదివ్వండి'"


దొర, పెళ్ళాంగొంతువైపు చూశాడు. గుసగుసలాడింది. తలుపుల దగ్గరికెళ్ళి చూశాడు. కళ్ళు గిలికి, గిలికి చూశాడు. కిందా ప్రక్కా మీదా పరికించి చూశాడు. చెక్కముక్కలు చూసి ఫకాల్మన్నాడు. 'పెళ్ళాంమీద కోపం, కుండలమీద చూపిచ్చినట్టు, బాగా పగలూ కావు దొరోయ్!" అన్నాడు.




పెద్ద సైజు

గోద్రెజ్ నం.1

మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు – మరి ఖుష్బు లన్నిటిలోనూ శ్రేష్ఠమైనది.



అసాధారణమైన గులాబీల పరిమళము.

గోద్రెజ్ సబ్బులలో అత్యుత్తమ నామము


బందులు, గోడికెలూ తుప్పపట్టి బలహీనంగా నిస్సారంగా వున్నయ్!

"అన్నీ కొత్త యినపసామాను సెయ్యాలి దొరోయ్! లిస్టు రాసిస్తా తెప్పించు..."

"హారి! ఇదంట్రా నువ్వు సేసేయెవ్వారం? ఆటితో ఆ సెక్కలతో, పాత సామానుతో సరిపుచ్చి సెయ్యి! లేపోతే దయ సెయ్యి"

"కొత్తసరుకులెయ్యకుండా ప్రత్నదేవు సేసా, సెయ్య నేను...ఇక నాకెంత... నా బతుకెంత."

తలుపులయ్య అందుకుని 'ఏందొరా! ఏనాటివో! ఆటితో సేయించావో, భళ్ళున తెల్లారుద్ది... ఒక్క గింజ నేకండా...సుబ్బు పక్కలోళ్ళు యేసుకుపోతారు. అన్నీ ఇరిగిపోనయ్. మొత్తం యెవ్వారం కంట్రాక్టిచ్చెయ్!...మిద్దెమీద కూనిడి బల్లలు రెండుండాల... తెచ్చి కిందేస్తా...పని జరిపియ్యి...''

పడాల్ వెంపు తాపీగా చూశాడు కామేల్!

"ఇంకా ఈ ముసలి బతుకులో ఎందుకు కష్టపెడతావ్ మమ్మల్ని..." అంటున్నయ్ చేతులు...

పడాల్ దొర కొత్తతలుపులు కట్టించడానికి పెళ్ళాం లేకండా చూసి ఒప్పుకున్నాడు. కూతురి పెళ్ళిపారికి బొమ్మలబల్ల చేయించడానికి దాచింది పాపం! గుండెల్లో తెరుగా గరుగా ఆలోచిస్తుంటే...బల్లలు దిగాయి క్రిందికి..

పెళ్ళాంకోపం...ఎదురుచూశాయి ఇంతలు కళ్ళు విప్పుకుని...తనకు జరగబోయే అన్యాయం గురించి, మొర పెట్టుకుంటూన్నట్టు—పడాల్ గుండె గుభేల్మంది! కొత్త చెక్కలు...ఏడెనిమిదిరూపాయల ఖరీదు... పెళ్ళాం గొంతు చించుకొని పోను...

"దొరోయ్! ఈ సెక్కల్తో సేయిస్తే, దాన్నెకాలు ఇనపగుదాల్లా వుంటయ్! తలుపు తెరిసిందా... ఎలకా పిలకా దూరిందిన్ని మాటే... కొత్తసరుకులే అన్నీ దేయించేద్దాం..."

అంటున్నాడు తలుపులయ్య... పడాల్ దొం వొళ్ళు మండింది. మన్య వీడెవడు? ప్రతీదానికీ బోడిసలహా...

"...నీదగ్గర సొమ్ముంటే కానియ్యరా! కానియ్యి! అడ్డగాడిదలా అరుస్తున్నావు!"

తలుపులయ్య నిక్కబచ్చిపోయాడు. కామేల్ కిసుక్కున నవ్వాడు.

"ఏరా! కంపుమువాం పెనావా! బల్లలు తెప్పించాను. ఇనపసరుకులు పాతాటితోటే తగలడు! పాడుచేశావో, నీబుర్ర రామకీర్తన పాడిస్తాను"

"తొక్కువాళ్ళం... నీయిష్టందొరా!" అని కామేల్ పనిలో చొరబడ్డాడు.

ఒక్కగింజ బీగుపో పెట్లేదేం?

ఒక్కగింజ మొక్క మొలవడానికి దారి లేదేం?

పడాల్ దొర కక్కుర్తి ఫజీల్మని వీపులు చరుస్తోంది-పోలెసింత ఆశ సంపాయించాడు! అదంతా యేంగాను? ఎవరు తినిపోను?

కామేల్ గాజాకళ్ళు పగలగొట్టుకొని, మామిండి బల్లలవంక, తుప్పుడు బందులూ గొడికెల వంక దీనంగా చూశాడు. గొంతులో గొణుక్కున్నాడు. ముఖం చిట్లించుకున్నాడు. పెదవులు బిగించి దీనుకున్నాడు. గడ్డం బరుక్కున్నాడు. "ఇయ్యేసి, తలుపులాడిస్తే తగలడినటుంటది"

అంటూ పనిగాడు.

పడాల్ దొం బెంచుమీద కూచుని, వడ్రంగిపిట్టవెంపు దీక్షగా చూస్తున్నాడు. "చెక్కలు చెక్కలైన ముసిలిపక్షి" అనుకుని నవ్వాడు.

"ఏటెం! పనుకునుతు?... ఒరేయ్ తలుపులయ్యా! ఈణ్ణిదుసుకెళ్ళి... బెన్నయ్యగాణ్ణి పిలుసుకురా! ఈడిగల పదు..." అని బెదిరించాడు.

తలుపులయ్య గాజా కళ్ళవంక చూశాడు. నీళ్ళు సుడితిప్పుకొంటున్నయ్! కసపసి పనిచేసి. చెక్కలు ముక్కలు చేసుకొంటున్నాడు బిడ్డలు చెక్కలొచ్చి, ఎగిరిపోయారు. ముసలమ్మ, తనూ—చిన్న గుడిసెలో కాపురం... పాతకాలంనాటి కొకకోటు, అతని శరీరంమీద చర్మంలా వేలాడుతోంది!

ముసల్ది పనిపాట్లకి పోయి, ఇన్ని గింజలు తెస్తే... కామేల్ వడ్రంపనిచేసి, ఇన్ని డబ్బులు గుంజుకొస్తే... ఆరోజు వెళ్ళమారుతుంది! పనిముట్లూ, పరికరాలూ అన్నీ పాతకాలం నాటివి! కొత్తవి కొనుక్కొనేందుకు తన ఊపిరి చాలదు!


తలుపు చెక్కలు గోడకి మోపుచేసి... చిత్రిక పట్టసం మొదలుపెట్టాడు హోయిన వగరుస్తూ...

"అరువెంబులూ, సంపు సర్పిన్లూ, బందులు మేకులూ, చుట్టుగందులకి తగిన మేకులూ తెప్పించుదొరా! కొత్తగొళ్ళెం ఒకటి!"

"ఎందుకురా! ఇయ్యన్నీ పనికిరావా? పాతాటితో సరిపెట్టమంటే... తెగనీలుడు...!" అని ఉరిమాడు దొర—

"పైగా కొతాల...పని ఖచ్చింపుగా ఉంటది. మీ కెన్నిసార్లు చెప్పినా తెలకపుంటే నే సేటి సెయ్యను."

చిత్రిపాటు ఉంగరాలు చుట్టూకొంటూ రాలుతోంది. జొత్తగా పలెటూరు కొక



ధాన్యం నూర్పిళ్ళ

ఫొటో : డి. వి. ఎస్. సోమయాజులు.]

పోయినా, అక్కడవన్నీ దొరకవు! పట్నం పంపించాలి! తలుపులయ్యని సిద్ధం చేశాడు. ఇన్ని డబ్బు లివ్వలేక యివ్వలేక యిచ్చి పంపాడు.

"శామ్యేల్! సాయంకాలందాకా పని చెయ్యరా! ఓ రూపాయి డబ్బులటుకుపో! పాలు...కళ్ళంలో కెళ్ళావంటే ఇన్ని గంజ లిప్పిస్తాలేరా! ఏం మాటాడవేం?"

"నీ తిం దొరా! మా పుస్కెవా అని ఇన్ని గంజనీళ్ళు కాచుకు తాగుతాం!"

అని బల్లచెక్కలు బాడిసతో చెక్కి మూలమట్టంతో సరిచేసి—ఛ్రుఛ్రు ఛ్రుఛ్రు చిత్రిపల్లు ఆడించాడు.

"బల్ల సరువ తగ్గిపోనీకు! ఊరికే చెక్క పారేస్తన్నవ్? చెక్క మందం తగ్గిపోయిందంటే, నీబుర్ర రాంకిరతన పాడుద్ది...అది సరిగ్గాంగానే, కై దిడ్డిసుమ్మానికి గొళ్ళె మెయ్యి"—అన్నాడు దొర.

శామ్యేల్ చేతిలో పని తెములటం లేదు. పదే పదే పొచ్చరిస్తున్నాడు. మధ్యాహ్నం కావస్తోంది.

"నిచ్చిని తెచ్చెయ్యి, దొరా!"

బల్ల చెక్కలు పూర్తి చేసి, కొసితయారుగా వుంచాడు. తుప్పపట్టిన బందులు వంకర టింకర లేకండా బాడిసతో కొట్టి చదును చేశాడు.

కొటుకుమ్మం దగ్గిరికెళ్ళి చూశాడు. దిడి అంతెసుంది. పడాల్ పాకలోకి నిచ్చెన కోసం వెళ్ళాడు.

పాత ముక్కాలిపీటా, భోజనాలపీటా తెచ్చి, "అబ్బీ! వీటన్నింటికి మేకు లెయ్యరా!" అంది.

బల్లచెక్కలు ఎగాదిగా చూసి, "కొత్తిది లా వున్నాయేం! మిద్దిమీదియ్ కాదు గందా!" అంది.

"కాదమ్మగోరు! పాత చెక్కతే సిత్రీపట్టం."

"ముందిటికి మేకులు వెయ్యి! పాతవో కొత్తవో మీదెక్కితే తెలుస్తుంది."


"ఏటండమ్మగారూ! నాది కంటరాట్టు తేం! ఇయ్యన్ని తెస్తాకుంటే అసలు కదల్దు. అతా పేలకే (అస్తమయపువేళ) దాస్కం బళ్ళోస్తాయని, దొర తొందర పెడితంటే, మీ కేటి పట్టన...ఐనా, యీ పీటలూ మేకులేసే వుంటాయనా... బాయ్యిలో యెట్టనానికే పనికొస్తయ్!..."

"వారి నీ పొగరుతూగ! చెప్పిన పని చెయ్యవూ? కంటరాట్టయితే మటుకు... ఐతే కూడు...పట్టుకెళ్ళువు గాని డబ్బులు" అని ఒక్క విసురు విసిరి... పెళ్ళాం గొంతు సాధించ బూనుకొంది.

పడాల్ దొరరాగానే, "దొరోయ్! అమ్మగారు పడిగట్టేసినారు ... చెక్కలు మిదెమీదినించి దించేశారని..." అని మూసలి ఇకిలింపు ఇకిలించాడు.

తలుపులయ్య కావలసిన సామాన్లు తెచ్చాడు...రెండేసి చెక్కలు సాపుచేసి, అలుగుతో కన్నాలు తొలిచి...చెమ్మలు వేసి జాయింటు చేశాడు. పాత బందులు బిగించి మేకులు వేసి......తలుపులయ్య సాయంతో కొత్త తలుపులు గోడకెలమీద ఆడించాడు. కొమ్మతగులాసే బాడిసతో బాదాడు.

దొర గుండెలు గుభగుభలాడాయి. పాత




# వడ్రంగిపిట్ట

బందులు అటుముక్కల్లా ఫెళ ఫెళ విరిగి పడేలా వున్నయ్! వాడికి దెబ్బమీద దెబ్బ తగిలి... బందులు అరుకులదగ్గర తుప్పు వ విరిగిపోయి, ఫెళా ఫెళార్భటులతో తలుపులు ధూళిలానికి ఒరిగిపోయాయి.

"దొరోయ్! నే సెపితే యిన్నావా? పాత సగుకు తుప్పు విరిగిపోవాయ్! కొత్త బందులు రెండు దెప్పించు... లేపోతే పడా దదు."

దొర పళ్ళు పటపటగొరికి... "హరి కోకి డిక్కా! బందు విరగ్గొట్టావు! సెక్కలు చీట వేశాయ్! ఆటి సామ్మెంతో తెలుసా? నాలుగు రూపాయాలు.. నాలుగు రూపాయలు అక్కడకక్క మరీకదులు—దొంగ నాయాల..." అని గర్జించాడు.

తలుపులయ్య తలుపుచాటున నక్కాడు. ఇలాంటి వెనక పోగయ్యాదేమా అని...

"...నే నేటి సెయ్యను? పాతబందులు యిరిగిపోనయ్? నే సెపుతుండలా?... ...సెభం నామీద సేసి ఏటి నాభం? కూటికి లేనోణ్ణి! కనికరించు దొరో! యేసు గారి పాచ్చి"

"దావాల పంతుల్ని పిలిసి నీ అంతు తేలుస్తా! దొంగనాయాల! నిప్పెవంలాంటి తలుపులు బద్దలుగొట్టావు. బందు విరిసిపోర నూకావ్? కోరటులో కిడ్పించి నిన్నేటి సేయిస్తానో సూడు"

"పాత..బందులుదొరోయ్...పాతయ్.."

శామ్యేల్ మూలిగాడు తాటిపందు మీద పడనక్కులా...గొళ్ళెమెయ్యాలని...... నిచ్చెనానించి పైకెక్కాడు. తల దిమ్మెక్కింది. కడుపులో పడాల్ దొర మాటలు పేగులు కెలుకుతున్నయ్! తెనెంత? తన బతుకెంత? కాళ్ళూ చేతులూ వణికాయి...నిచ్చెన చలికాలపు నగ్న దేహంలా గజగజ వణికి జర జర జారింది.

శామ్యూల్ త్రిశంకుస్వర్గంనించి...... అంచెలంచెలుగా భూపతనమెందిల్లాడు. ఉలి, బాడిశా ముసలివళ్ళు కప్పుకొని యేడ్చాయి.

పడాల్ దొర 'హోరి ముసలిపీనుగా!' అని కలుక్కుమన్నాడు.

తలుపులయ్య గొలుమన్నాడు.

పెళ్లాం గొంతు తొంగిచూసింది.

వడ్రంగిపిట్ట కొబ్బరిచెట్టుమీద కిక్కున కూసింది.

వాతావరణం బావురుమని కన్నీళ్ళు రాల్చింది.

"దొరోయ్! ఏటి దారి...పచ్చే సావొచ్చింది"

తలుపులయ్య ముక్కు దగర వేలెట్టి చూశాడు. ప్రాణపక్షి రెక్కలు టప టప గొట్టుకొంటోంది.

(63-వ పేజీ చూడండి)

# ★ వడ్రంగిపిట్ట ★

(12 -పేజీ తరువాయి)

చేతిమీద ఉలిక్కిపడిన శ్రుతికవరాల్లో రక్తం ఆహ్వానం పంపింది

"బావ నేనుదొరా! వో యిదుకుకు..." అని అరిచాడు తలుపులయ్య.

'...దావాల పంతులు-దావాలపంతులుని పిలుచుకురా' అని దొర ప్రేలాడు.

"మీరుగాదా మ్మ్ కోకండి! ఎటొచ్చి ఎటుగానో...?" అంటోంది పెళ్లాంగొంతు.

తలుపులయ్య దొడిదారిని లంఘించాడు. "పదాలూ...పదాలూ!" అని ఆప్యాయంగా పిలుచుకొంటూ దావాల పంతులు రంగంలో ప్రవేశించాడు.

పెళ్లాంగొంతు పక్కకి తొలిగింది. "వీపెపుతూ నే వున్నాను యున్నారు గదు... చూడండి" అంది.

పంతులు శామ్యేల్ని పరకాయించి చూసి "అరి వెధవా! నిక్షేపం లాంటి ట్రంకులో పడా వేమిట్రా? నీకర్మగాలా—ముంగలి పదాల్ని పిలుచకరండి! అన్నాడు.

శామ్యేల్ కళేబరం చుట్టూ, బాడితా, ఉలీ. బరమా విషాదగీతం గానం చేస్తున్నయ్!

"ఏది పదాల్! లంకపాగాయకాడ... అందుకో!"

"ఏటీం! పంతులుగారూ! ఏటి లిటిగేశణ్......ఈడు ఉడికుమ్మ్నాని గొళ్లెం పెయ్యబోయి, నిచ్చెని జారిపడ్డాడు. బందు తిరగొట్టడు. తలుపు చెక్కలు బదులుగొట్టాడు. అదుపడాడు ఏటి దారికి ఒళ్లె పాణాలుపోతే. వల్ల పరివారం కొరుగుకుందా. దిక్కుమాలినోడు ఈణ్ని లాక్కొచ్చాడు. వటింట్లో పడి వస్తే...ఏం దారి? పంతులుగారూ!"

పంతులు ఆలోచనలో పడ్డాడు. ఎంతకీ అంతు తేలడంలేదు! మూలుగుతూన్న శామ్యేల్ కేసి చూసి ఢక్కున నవ్వాడు... పకలబడి నవ్వాడు!

పదాల్ దొరా, పంతులుని చూసి ఇకిలించాడు లోపల ఉండుకున్నావరి!

వాడే పడితే, తప్పెవరిది?

పదాల్ తలుపులయ్యచేత పిలిపించాడు. గోలెపెయ్యమన్నాడు. నిచ్చెన తెగాడు. జారింది, పడ్డాడు.

ఐతే నిచ్చెవరిది?

"పదాల్! ముందు నిచ్చెనక్కణ్ణుంచి, తీసిపారెయ్! పోలీసులు చూశారో, ఇలు కుంపేసుకుపోతారు. నేరమంతా నీ మీద పెట్టుకుపడుతుంది. అనలే, పబ్లిక్ ప్రాసిక్యూటరు క్రిష్టియనుట! అంచేత మెల్లిగా కథ మార్చెయ్యాలి! వాడికి మూర్ఛ రోగముందని చెప్పు ఎవరేనా అడిగితే..."

పంతుల్ని బావుకుమనికొనిలించు కొన్నంత పనీ చేశాడు, పదాల్:

"పంతులుగారూ! పొద్దున్నే ఎవరి ముఖం చూసేనోగాని పెద్ద లిటిగేషన్ వొచ్చి పడిందండి?"

తలుపులయ్య సంగలి పదాల్ని వెంట పెట్టుకొచ్చాడు. పదాలు, శామ్యేల్ ని చూసి, "ఈడా? ఈడికా వయిద్దెగం? నేను సెయ్యను! ఈడికి నాకు సిన్నప్పట్నుంచీ యిరోదం" అని వసిగాడు.

"నోరుమూశావుగాని...వైద్యం చెయ్యి! మీరూమీరూ అంతా ఒకాటే! మూలాడికి వైద్యం చెయ్యనన్నావని... పోలీసు రిపోర్టిచ్చానంటే, చేడీలేని లాక్కుడతారు! జాగ్రత్త!" అని కన్నుగీటాడు పదాల్ కేసి!

పదాలు పణుకుతుంటూ, పేదకుక్కలా పడశామ్యేల్ని కదిలించాడు. చీకటిముద్దలా ఊపిరివిడుస్తున్నాడు.

"మూర్ఛలో ఉన్నాడండి! మ్రోతా వచ్చేదాకా నిల్చోత్రాలి!" అన్నాడు తలుపులయ్య కేసి చూసి...

కుశమక్కలు చింపి గాయం పడచోట మందుపూసి కట్టుకట్టాడు.

గంటకి కళ్లు తెరచాడు శామ్యేల్. 'బాక శాఫ'ని మూలుగుతూ.

ఈ లోపులో శామ్యేల్ ముసల్ది పరుగెత్తుకొచ్చి శోకన్నాలు మొదలు పెట్టింది.

"నా కొక్క మరగొట్టితే, కపుదూపుకుంటూనే......మీవోడి మక్కెలిరగ్గొట్టాడు! నా లుగు రూపాయలు అక్కడకక్కి మరీ కదండి! లేకపోతే ... అంగం గింపం కదలనివ్వను!" అని దొర ఉగ్ర రిబుస కుక్కుచున్నాడు.

పంతులు హుషారిచ్చాడు.

తలుపులయ్య గోజుతూ, "ఆడు పాత్ర బతుకు మన్యా అలాడతావుంటే ముద్దె మీ గోలేటిదొరా!" అన్నాడు.

"నీకు తెలదూగుకోరా! దావాపంతులుగారి లిటిగేషన్"


## జమ్మి వారి "లివర్ క్యూర్"

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

క్రమమైన నెలవారి కార్యక్రమం.

పసిపాపల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు మా ఖాతాదారుల సుఖ, సౌఖ్యముల నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదీలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

| సలము | తేదీ | వేళ | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9-11 | అజంత హోటల్, ట్రంకురోడ్. |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9-12 | తాజ్ మహల్ హోటల్, సరోజినీదేవిరోడ్. |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9-12 | న్యూతాజ్ మహల్ హోటల్, సుల్తాన్‌బజార్. |
| తెనాలి | 12 | ఉ॥ 9-11 | కన్యకాపరమేశ్వరి సత్రం. |
| గుంటూరు | 14 | ఉ॥ 9-11 | మెసర్సు మెడికల్ సోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9-11 | మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9-11 | మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, బాండు కం॥ ఏజెంటు, 8/101 ఇన్నిస్‌పేట. |
| భీమవరం | 20 | ఉ॥ 9-11 | మెసర్సు ప్రసాద్ సన్సు&కం, కెమిస్ట్సు, |
| జంషెడ్‌పూర్ | 15 | ఉ॥ 9-11 సా॥ 4-6 | సిటీ కెమిస్ట్సు, సాక్చి. |
| ఖరగ్‌పూరు | 4 | ఉ॥ 9-11 సా॥ 3-5 | మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్ట్సు & డ్రగిస్ట్సు: ఎస్. టి. ఇ. 155, రైల్వే మార్కెటు. |

## జమ్మి వెంకటరమణయ్య & సన్స్,

మద్రాసు-4.

బ్రాంచీలు:

| | | |
|---|---|---|
| గుండా కృష్ణమూర్తి బిల్డింగ్ 17/829, నాగేశ్వరరావు పంతులురోడ్, విజయవాడ-2. | ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ, | 182/1, మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా. |

# ★ జీవనలీల ★

(20 వ పేజీ తరువాయి)

మతి సగర్వంగా "నే కలాంటివన్నీ కనిపెట్టగలను అక్కా! నేను ఎంత అమాయకురాలినైనా అంత అమాయకురాల్ని కాదు" అన్నది.

"అవును, అలాగే తోస్తుంది" అన్నది జయ చిరాకుగా. వనవిహారి హోటల్ కి వచ్చినప్పుడు ఎక్కువసేపు లేడక్కడ. అప్పుడు అతడ్ని గురించి మతికి ఓ రకమైన భావం కలిగింది. కాని ఇక్కడ చూస్తే అతడు మరోరకంగా కన్పించాడు. ఎప్పుడూ హడావిడిగానే ఉంటాడు. ఒక్క క్షణంకూడా తీరిక ఉన్నట్టు కన్పించని వ్యక్తి. బొమ్మలు వేస్తూ చూస్తుంటే అతడికి అసలు ఆ సేక లేదలే ఉంది. ఎప్పుడూ కుంచె పట్టుకునే ఉంటాడు. అతడికి చమత్కారంగా మాట్లాడటం — ఎదుటివాళ్ళని నవ్వించటం అంటే ఇష్టం కాబోలు అనుకుంది మతి మొదట్లో. హోటల్ గదిలో తనని నవ్వించాడు; ఇక్కడికొచ్చి చూస్తే అతడు ఒట్టి సబ్బులా ఉన్నాడు. తన భర్త చాలా ప్రతిభ కలవాడని, తెలివికలవాడని ఒకసారి జయ మతితో అన్నది కాని, అతనలాంటివాడిలా కన్పించడం లేదు. అంతకంటె అతడు ఒట్టి పిరికివాడని చెప్పవచ్చు. జయ అంటే అతడు భయపడతాడు — కుమార్ కంటె ఎక్కువ భయపడతాడు. అందులో సందేహం లేదు. ఇంత నిరీహుడైన సామాన్య వ్యక్తిమీద జయకి అలాంటి అలాంటి అభిప్రాయం ఎలా ఏర్పడిందో మతికి బోధపడలేదు. వనవిహారి ఏదైనా చెయ్యగలడు — అనేక కళలలో పేరు పొందవలసినవాడు — కాని దారిద్ర్యం మూలంగా ఇలా ఉన్నాడు పాపం! అన్న జాలిని మతి మనసులో జయే కలిగించింది. బొమ్మలు గీసి గొప్పవాళ్ళవుతారా ఏమిటి ఎవరైనా?... ప్రతిభ, శిల్పం, చిత్రకళ — అవేవి ఏమిటో మతికి తెలియదు. అయినా జయ — వనవిహారిల సంపర్కంలోని అసంబద్ధతని ఆమె బాగా గ్రహించింది. తెలివితేటలయినా ఉంటే అవి జయకి ఉంది. భర్తని పెద్దదొరగా పోషించగలదామె. [illegible] సామర్థ్యాలు తెలుసుకున్నవాడైనా వనవిహారి భార్య అంటే భయంనుకు ఆమెకి వతోనుగా [illegible] చూస్తుంటాడు. పేద గృహస్థు. పెళ్ళాంయొక్క రాజ్యభిక్షుడైన [illegible] నటించవలసిన స్థితి ఏమున్నాదో — వనవిహారికికూడా అలాంటి నిక్కచ్చి పడింది.

"నాకే కనుక డబ్బు ఉంటేనా మతీ! డబ్బుకోసం రాని బొమ్మలు వెయ్యవలసిన అవసరం కనుక లేకపోతే —!" అన్నది జయ మతితో.

"ఎవరేది చేసినా డబ్బుకోసమే చేస్తారక్కా! చెయ్యరూ?"

"మామూలు వాళ్ళు చేస్తారు. కవులకీ చిత్రకారులకీ అలాంటి స్వల్ప విషయాలమీద దృష్టి ఉంటే జరుగుతుందా?".

మతి కొంచెం ఆలోచించి — "డబ్బుకూడా విలువ ఎంచేది మరి? నీ చేతిలోకి డబ్బు వచ్చిందంటేచాలు ఊరికే ఖర్చుపెట్టేస్తావు. నీ స్వభావంకూడా ఆయన స్వభావం లాంటిదే" అన్నది.

"నీకదేమీ తెలియదు మతీ! శిల్పమనస్సు కొంచెంచేదాన్ని జనీ సమకూర్చలేకపోతున్నాను. డబ్బున్నప్పుడు ఏదో నాలుగు రోజులు కాస్త లోటు లేకుండా జరుపుతుంటాను, వారి ప్రతిభకి తగిన వట్టుమాత్రం జరుపలేకపోతున్నాను."

మతి ఒక్కొక్కప్పుడు దగ్గిరికివెళ్ళి వనవిహారి వేసే బొమ్మల్ని విస్తుపోతూ చూస్తూనుంచునేది వెనకాల. వనవిహారి చిత్రంలో చెట్టుచేమలు, ఇళ్ళు — మేడలు, మనుషులు, వాళ్ళ వస్తువులు అన్నీ అద్భుతంగా కన్పించేవి మతికి. ఆమె వచ్చిన సంగతి గమనించి వనవిహారి వెనక్కి తిరిగి చూసేవాడు. అతడి చూపులో ఆపేక్ష వ్యక్తమయ్యేది. "కాస్త తీరిక చిక్కగానే నీ చిత్తరువు ఒకటి వేస్తాను పిల్లా!" అనేవాడు.

"నాకు వద్దు" అన్నది మతి.

"ఏం, కోపం ఎందుకు వచ్చింది?"

"పిల్లా అని పిలవదని అనలేదూ?"

వనవిహారి నవ్వాడు — "నీకో పనిపిల్ల ప్రత్యేకించి తరచూ విన్ను పిల్లా అని తప్ప మరోరకంగా పిలవనే పిలవను"

మతిని చూసి జయ ఆమెని చేతో సైగచేసి పిలిచింది. దగిరికి వెళ్ళగానే జయ ముఖం గంభీరంగా పెట్టి — "చిత్రాలు వేసేప్పుడు దగిరికి వెళ్ళి వారికి చిరాకు కలిగించకు మతీ!" అన్నది.

'అబ్బో! ఏమి ఆజ్ఞ అంటేను!' అనుకుంది మతి......

—(ఇంకా వుంది)

# ★ వడ్రంగిపిట్ట ★

[illegible] వృక్షం [illegible] గా [illegible] కొంటోంది. చుట్టుప్రక్కల వాళ్ళంతా పోగయ్యారు. నలుగురూ నాలుగుమాటలూ అన్నారు.

సదాల్ దొర పెదకొడుకు "దానిని కొట్టి తలుపులు తయారు చెయ్యండి!" అంటూ శాసించి వెళ్ళాడు.

మూగిన జనం నాపి నిలుపోయారు!

పంతులు సదాల్ చెవులో ఊదుతూ, "శామ్యేల్ గాణ్ణి వదలకొట్టు ... కాలి డబ్బులిచ్చి... లేకపోతే, మాకింత మా కొచ్చి పడుతుంది."

పేమునా ర్యావ్వశేంనాపి తెలుసుకోలేదు ఈసేర!

"నిశ్శబ్దంగా అంటి నా ముఖం చంపే కాదు: ఈతని మామూలు మనిషిని చెయ్యండి... బోలెడు సొమ్మువుంది బాబోయ్!" అని గొంతు చించుకొని, ఏడుపు ప్రారంభించింది ముసిల్ది...

శామ్యేల్ జీవితపరిస్థితి అటో యిటో అన్నట్టుంది.

పంటలు చలగా జారుతున్నాయి.

సదాల్ దొర ఉక్కిరిబిక్కిరయ్యాడు.

తలుపులయ్య శామ్యేల్ దగర కూర్చుని విసురుతున్నాడు.

పెళ్ళాంగొంతు కట్టుపడిపోయింది.

పిల్లకాకుల తలలో సగాలు చిక్కులు పడుతున్నాయ్!

ఇలంతా హోరుమని విసోంది తుపాను!

కొబ్బరి చెట్టుమీద వడ్రంగిపిట్ట ఎప్పుడో ఎగిరిపోయింది!

ముసల్దాని కోకన్నాలు క్రమ తిమింగి గాలంలో పడుతున్నాయి.

సదాల్ దొర పెద్దోడు కప్పిన వంద రూపాయలు రొంటెలో దోపుకుని మరింత బావురు మంది ముసిల్ది.

శామ్యేల్ చుట్టూ అలముకొన్న విషాద జాలంలో పడిన వడ్రంగిపిట్ట...గిలగిలతన్నుకు చస్తోంది. ఉలి, బాడిశ అతనిచుట్టూ తిప్ప లాగి మృత్యు నృత్యం చేస్తున్నయ్!

తలుపులయ్య కన్నీటిబొట్లు రాల్చి కర్మ తత్వాన్ని తెలిపాడు!

"తలుపు చెక్కలు మనిషిని బలిగోరాయ్ ధాన్యంకోటో కక వుంది."

అంది ఆకాశవాణి. ★

Printed and published for [illegible] Estates Private Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad